క్లుప్తంగా

కోరం లేక వాయిదా



ఖాళీగా దర్శమిస్తున్న కుర్చీలు

పాపన్నపేట(మెదక్): కోరం లేక పాపన్నపేట మండల పరిషత్ సర్వ సభ్య సమావేశం వాయిదా పడింది. శుక్రవారం ఉదయం 11.30 గంటలకు ఎంపీపీ చందన ప్రశాంత్‌రెడ్డి, పాపన్నపేట, అర్కెల ఎంపీటీసీలు ఆకుల శ్రీనివాస్, మౌనిక రాజు, మల్లంపేట సర్పంచ్ బాపురెడ్డి హాజరయ్యారు. తర్వాత సభ్యులు ఎవరు రాకపోవడంతో ఇన్‌చార్జి ఎంపీడీఓ లక్ష్మీకాంత్‌రెడ్డి సమావేశాన్ని వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు.

మౌలిక సదుపాయాలు కల్పించండి



పోలింగ్ స్టేషన్‌ను పరిశీలిస్తున్న ఎంపీడీఓ

కొల్చారం(నర్సాపూర్): పోలింగ్ కేంద్రాల్లో అవసరమైన అన్ని ఏర్పాట్లను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని ఎంపీడీఓ గణేష్ రెడ్డి ఆయా గ్రామాల పంచాయతీ సిబ్బందికి సూచించారు. శుక్రవారం మండలంలోని చిన్నఘనాపూర్, సంగాయిపేట, రంగంపేట పైతర, తుక్కాపూర్, కోనాపూర్, ఏటిగడ్డ మాందాపూర్, ఎనగండ్ల గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. పోలింగ్ కేంద్రాల్లో అవసరమైన విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయడం, ఏమైనా సమస్యలు ఉంటే వాటిని త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. అక్కడి నుంచి ఆ గ్రామాల్లో కొనసాగుతున్న గ్రామ నర్సరీల పనులను తనిఖీ చేశారు. ఆయన వెంట ఎంపీఓ లక్ష్మీనారాయణ, పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

సునీతారెడ్డి పూజలు



హారతి తీసుకుంటున్న సునీతారెడ్డి

శివ్వంపేట(నర్సాపూర్): మండల కేంద్రమైన శివ్వంపేటలో కొలువైన బగలాముఖీని బీఆర్ఎస్ నర్సాపూర్ అభ్యర్థి సునీతా లక్ష్మారెడ్డి శుక్రవారం దర్శించుకున్నారు. పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. చండీకాంబ ఆలయంలో ప్రత్యేక పూజలు చేపట్టారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ పబ్బ మహేష్‌గుప్తా, సర్పంచ్ శ్రీనివాస్‌గౌడ్, ఉప సర్పంచ్ పద్మ, బీఆర్ఎస్ నాయకులు ముత్యంరెడ్డి, లక్ష్మీనర్సయ్య, కొండల్, అశోక్, ఖదీర్, శోభన్‌బాబు, రవినాయక్, శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

దీక్షతో మానసిక ప్రశాంతత



అయ్యప్ప దీక్ష స్వీకరిస్తున్న భక్తులు

పెద్దశంకరంపేట(మెదక్): అయ్యప్ప దీక్షతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని గురుస్వామి రామచంద్రాచారి అన్నారు. శుక్రవారం పలువురు భక్తులు ఆయన ఆధ్వర్యంలో అయ్యప్ప దీక్ష స్వీకరించారు. ఈ సందర్భంగా వారికి స్థానిక వేణుగోపాలస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాలధారణ నిర్వహించారు. గురుస్వాములు రాములు, శ్రీహరి, నరేశ్, గాలి శివ ఉన్నారు.

సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



బీఆర్ఎస్‌లో చేరుతున్న కురుమ సంఘం నాయకులు

పెద్దశంకరంపేట(మెదక్): బీఆర్ఎస్ అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తోందని పార్టీ మండల అధ్యక్షుడు మురళీపంతులు, ఎంపీపీ జంగం శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని మక్తలక్ష్మాపూర్‌కు చెందిన కురుమ సంఘం సభ్యులు పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీఆర్ఎస్ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ కవితా రమేష్, పల్లె ఉమాకాంత్, మల్లేషం, చంద్రమ్మ, సతీష్ ఉన్నారు.

కాంగ్రెస్ వస్తే కరెంట్ కష్టాలే



దరిపల్లిలో గొర్రెల కాపరితో మాట్లాడుతున్న పద్మాదేవేందర్‌రెడ్డి

- బీఆర్ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డి

చిన్నశంకరంపేట(మెదక్): కాంగ్రెస్ వస్తే కరెంట్ కష్టాలు తప్పవని బీఆర్ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డి అన్నారు. ఆపార్టీ మాయమాటలు, మోసం మాటలను నమ్మవద్దని కోరారు. శుక్రవారం మండలంలోని ధరిపల్లి, గవ్వలపల్లి, అగ్రహారం, కొర్విపల్లి, ప్యాటగడ్డ, గవ్వలపల్లి తండాల్లో ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్‌తోనే సబ్బండ వర్గాలకు మేలు జరుగుతుందని తెలిపారు. ఈ ప్రభుత్వ పాలనలోనే రైతులకు మేలు జరుగుతుందన్నారు. రైతుబంధు, రైతుబీమా, ఉచిత విద్యుత్ అందించామని చెప్పారు. యాదవులకు గొర్రెల పంపిణీ ద్వారా ఆదుకున్నామని గుర్తుచేశారు. ప్రతి ఇంటికీ బీమా సౌకర్యం కల్పించనున్నట్లు తెలిపారు. బీఆర్ఎస్‌ను ఆదరించి కారు గుర్తుకు ఓటువేసి తనను గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు ఏకే గంగాధర్‌రావు, మ్యాడం బాలక్రిష్ణ, పోతరాజ్ రమణ, జెడ్పీటీసీ పట్లోరి మాధవి రాజు, సర్పంచ్‌లు సిద్దిరామ్‌రెడ్డి, ఎంపీటీసీ రాణావ్మ, మాజీ ఎంపీటీసీలు అంజాగౌడ్, ఉప్పరి శ్రీనివాస్, మాజీ సర్పంచ్‌లు మహిపాల్‌రెడ్డి, పాండు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు. మండలంలోని సూరారం గౌడ సంఘం సభ్యులు బీఆర్ఎస్‌లో చేరారు.

భర్త స్నేహితుడినంటూ..

- పుస్తెలతాడు తీసుకొని ఉడాయింపు

రామాయంపేట(మెదక్): గుర్తుతెలియని వ్యక్తి భర్త స్నేహితుడంటూ చెప్పి వివాహిత పుస్తెలతాడు తీసుకొని ఉడాయించాడు. ఈ సంఘటన గుల్పర్తి గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన వివాహిత రమ్య ఇంటిలో ఉంది. ఆగంతకుడు బైక్‌పై ఆమె ఇంటి వద్దకు వచ్చాడు. తన భర్త స్నేహితుడిని మెడలో ఉన్న మూడు తులాల బంగారు పుస్తెలతాడు ఫొటో తీసుకొని ఇస్తానని నమ్మించాడు. దీంతో ఆమె మెడలో నుంచి తీసి ఇచ్చింది. కాల్ చేసి తన భర్తతో మాట్లాడమని సిమ్‌కార్డు లేని ఫోన్ ఇచ్చాడు. ఇది తెలియక అందులో మాట్లాడటానికి యత్నించగా కాల్ కలవలేదు. సదరు వ్యక్తి ఇంటిలో నుంచి ఒయటకు వెళ్లిపోతుండగా పుస్తెలతాడు ఇవ్వమని అడిగింది. సంచిలో వేశానని జవాబు చెప్పి వెళ్లిపోయాడు. లోపలికి వెళ్లిన రమ్య అందులో చూడగా



బాధితురాలు రమ్య



పుటేజీలో రికార్డయిన ఆగంతకుడు

వస్తువు కనిపించకపోవడంతో తాను మోసపోయాయని రోదిస్తూ ఇరుగు పొరుగు వారికి జరిగిన విషయం చెప్పింది. పోలీసులకూ ఫిర్యాదు చేసింది. వారు దారిలో ఉన్న సీసీ పుటేజీ పరిశీలించగా ఆగంతకుడు బైక్‌పై వెళ్లినట్లు రికార్డు అయింది. వాహనం నంబర్ ఆధారంగా కేసు దర్యాప్తులో ఉంది.

సంక్షేమ పథకాలకు పెద్దపీట

నిజాంపేట(మెదక్): బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని వంజరి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకటేశం అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం సంఘం సభ్యులతో కలిసి ఆయన ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం వివిధ సంఘాలకు ప్రత్యేకంగా భవనాలు ఏర్పాటు చేసిందని తెలిపారు. తమ సంఘం కోసం ఉప్పల్ భగాయత్‌లో ఎకరం స్థలం కేటాయించిన్నట్లు చెప్పారు. సంఘం అభివృద్ధి కోసం కోటి రూపాయల నిధులను కూడా మంజూరు చేసినట్లు తెలిపారు. కేసీఆర్ ప్రభుత్వంలో రైతులకు, అనేక కుల సంఘాలకు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టిన్నట్లు తెలిపారు. సభ్యులందరూ బీఆర్ఎస్‌కు ఓటు వేసి మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేదర్ రెడ్డి గెలిపించుకుంటామని తెలిపారు. గ్రామానికి చెందిన కొంత మంది నిజాంపేట పీఏసీఎస్ చైర్మన్ పప్పుల బాపురెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో మావురం రామచంద్రం, ప్రభాకర్ పాల్గొన్నారు.

ఆస్పత్రిలో వైద్యశిబిరం

నర్సాపూర్‌రూరల్: నర్సాపూర్‌లో ఉన్న ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో పునర్నిర్మాణ శస్త్ర చికిత్స శిబిరం శుక్రవారం నిర్వహించారు. ఆర్‌బీఎస్‌కే, ఆకార్ ఆశా ఆస్పత్రి వేడుకల్లో భాగంగా ఈ శిబిరం ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా 0–18 ఏళ్ల లోపు వారికి 52 మంది హాజరు కాగా అందరికీ పరీక్షలు నిర్వహించారు. వారిలో 22 మందికి ఉచిత ఆపరేషన్లు చేసేందుకు రిఫర్ చేశారు. కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి చందూనాయక్, అదనపు వైద్యాధికారి నిర్మల, వైద్యులు మాధూరి, ఆర్‌బీఎస్‌కే నోడల్ అధికారి రమేశ్‌బాబు పాల్గొన్నారు.

బీజేపీ ప్రచారం

మనోహరాబాద్(తూప్రాన్): బీజేపీకి గ్రామాల్లో ఆదరణ పెరుగుతోందని జిల్లా యువమోర్చా ప్రధాన కార్యదర్శి అజయ్‌కుమార్ అన్నారు. శుక్రవారం మనోహరాబాద్‌లో మాజీ సర్పంచ్ అయిలయ్య, నాయకులతో కలిసి ఆయన ఈటల తరఫున ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ నెల 26న తూప్రాన్‌లో జరిగే ప్రధాని మోదీ సభకు తరలి రావాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

రాష్ట్రంలో హస్తం గాలి

- పార్టీ అభ్యర్థి ఆవుల రాజిరెడ్డి

నర్సాపూర్: నర్సాపూర్ నియోజకవర్గంతోపాటు రాష్ట్రంలో కాంగ్రెస్ గాలి వీస్తోందని పార్టీ అభ్యర్థి ఆవుల రాజిరెడ్డి చెప్పారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడిందని ఆరోపించారు. ప్రజలు బీఆర్ఎస్ పట్ల విముఖతతో ఉన్నారన్నారు. వారంతా తమ వైపు వచ్చారని చెప్పారు. నర్సాపూర్‌లో తనను ప్రజలు ఆదరిస్తున్నారని, ఈ ఆదరాభిమానంతో తాను గెలుస్తానని ధీమా వ్యక్తం చేశారు. ఎంపీపీ అధ్యక్షురాలు జ్యోతిసురేశ్ తిరిగి కాంగ్రెస్‌లో రావడం సంతోషంగా ఉందని చెప్పారు. నర్సాపూర్‌కు చెందిన ఆంజనేయులు గౌడ్‌ను డీసీసీ యాక్టివ్ ప్రెసిడెంట్‌గా రాష్ట్ర ఇన్‌చార్జి మాణిక్‌రావు ఠాక్రే నియమించడంపై ఆవుల రాజిరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఆంజనేయులు గౌడ్, జ్యోతి సురేశ్ నాయక్‌లను ఆయన పార్టీ కండువాలు కప్పారు. అనంతరం వారిని సన్మానించారు.

ప్రజలు బ్రహ్మరథం..

ప్రజలు తమకు బ్రహ్మరథం పడుతున్నారని కాంగ్రెస్ అభ్యర్థి ఆవుల రాజిరెడ్డి చెప్పారు. శుక్రవారం పట్టణంలో ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాము ఏ గ్రామానికి ప్రచారానికి వెళ్లినా ప్రజలు అండగా ఉంటూ బ్రహ్మరథం పడుతున్నారన్నారు. బీఆర్ఎస్ పట్ల ప్రజలు తీవ్ర వ్యతిరేకతతో ఉన్నారని చెప్పారు. ప్రచారంలో జిల్లా యాక్టివ్ ప్రెసిడెంట్ ఆంజనేయులుగౌడ్, ఇతర నాయకులు పాల్గొన్నారు.



నర్సాపూర్ లో ప్రచారం చేస్తున్న రాజిరెడ్డి, నాయకులు

తిమ్మాపూర్‌లో ప్రచారం

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని తిమ్మాపూర్‌లో కాంగ్రెస్ అభ్యర్థి ఆవుల రాజిరెడ్డిని గెలిపించాలని కోరుతూ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్‌తోనే ప్రజలకు న్యాయం జరుగుతోందన్నారు.

కాంగ్రెస్‌తోనే మార్పు సాధ్యం

చిలప్‌చెడ్(నర్సాపూర్): కాంగ్రెస్‌ను గెలిపిస్తేనే నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమని పార్టీ అభ్యర్థి ఆవుల రాజిరెడ్డి సతీమణి శైలజ అన్నారు. శుక్రవారం చిలప్‌చెడ్ మండలం గంగారం, అజ్జమర్రి, బండపోతుగల్, ఫైజాబాద్ గ్రామాల్లో పార్టీ మండల నాయకులతో కలిసి ఆమె ఇంటింటా ప్రచారం చేశారు. బీఆర్ఎస్ పాలనలో ప్రజలు విసిగిపోయారని విమర్శించారు. మండల అధ్యక్షుడు నారాయణరెడ్డి, ఉపాధ్యక్షుడు పండరి, సొసైటీ డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు శంకర్‌రెడ్డి, పాపయ్య, తదితరులు పాల్గొన్నారు.

చేరికలు

కొల్చారం(నర్సాపూర్): మండలంలోని పోతంశెట్టిపల్లి గ్రామానికి చెందిన 50 మంది బీఆర్ఎస్‌కు చెందిన కార్యకర్తలు నర్సాపూర్ కాంగ్రెస్ అభ్యర్థి ఆవుల రాజిరెడ్డి ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. కాగా పార్టీ మండల అధ్యక్షుడు మల్లేశం గౌడ్ శుక్రవారం తెలిపారు.

ప్రభుత్వానికి ప్రజలు..

శివ్వంపేట(నర్సాపూర్): మండల కేంద్రమైన శివ్వంపేటతోపాటు పలు గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు శుక్రవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. నర్సాపూర్ కాంగ్రెస్ అభ్యర్థి ఆవుల రాజిరెడ్డికి మద్దతుగా చేతి గుర్తుకు ఓటేసి గెలిపించాల్సిందిగా ఓటర్లను కోరారు.

'ఓటమి భయంతోనే ఆరోపణలు'

తూప్రాన్: బీఆర్ఆస్ నాయకులు ఓటమి భయంతో కాంగ్రెస్‌పై ఆరోపణలు చేస్తున్నాయని పార్టీ మున్సిపల్ పట్టణ శాఖ అధ్యక్షుడు పల్లేర్ల రవీందర్‌గుప్త అన్నారు. శుక్రవారం పట్టణంలో ఆయా వార్డుల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్‌తో విసుగు చెందిన ప్రజలు మార్పు కోరుకుంటున్నారని తెలిపారు. ఆరు గ్యారంటీలు ప్రజలకు ఉపయోగకరంగా ఉన్నాయని కాంగ్రెస్ కు ఓటు వేసి గెలిపించాలని కోరారు. అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉంటుందని ప్రతి ఒక్కరూ హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు ఉమర్, అనిల్, నాగరాజు, శశిభూషణ్‌రెడ్డి, సత్యనారాయణ, నరేందర్, అజేయ్, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రాభివృద్ధికి కేసీఆర్ ప్రాధాన్యం

- జెడ్పీ చైర్ పర్సన్ హేమలత

మనోహరాబాద్(తూప్రాన్): ఈసారి జరిగే ఎన్నికల్లో కేసీఆర్ విజయం పక్కా అని, మూడోసారి హ్యాట్రిక్ సీఎంగా అవుతారని జెడ్పీ చైర్ పర్సన్ ర్యాకల హేమలత శేఖర్‌గౌడ్ అన్నారు. శుక్రవారం మనోహరాబాద్ మండలం కోనాయపల్లి(పీటీ)లో కేసీఆర్ తరఫున ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కేసీఆర్ రాష్ట్రాభివృద్ధికి ఎంతో కృషి చేశారన్నారు. కేసీఆర్ పథకం రాని ఇల్లు లేదని చెప్పారు. గ్రామాల్లో ప్రజలు బీఆర్ఎస్‌కే మద్దతు పలుకుతున్నారన్నారు. కార్యక్రమంలో తూప్రాన్ పీఏసీఎస్ చైర్మన్ బాలకృష్టారెడ్డి, వైస్‌ఎంపీపీ విఠల్‌రెడ్డి, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు సుదాకర్ రెడ్డి, ఉప సర్పంచ్ మహేందర్‌రెడ్డి, నాయకులు నాగిరెడ్డి, భానుచందర్, భాలేశ్, విశాల్ తదితరులు పాల్గొన్నారు.



కోనాయపల్లి(పీటీ)లో ప్రచారం చేస్తున్న హేమలత

ఆటో, బైక్ ఢీకొని ఒకరి మృతి

మడూరు శివారులో ఘటన

చిన్నశంకరంపేట(మెదక్): ఎదురెదురుగా వస్తున్న ఆటో, బైక్ ఢీకొనగా ఒకరు మృతిచెందిన సంఘటన చిన్నశంకరంపేట మండలంలో శుక్రవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. శాలిపేట గ్రామానికి చెందిన ఉప్పరి గణేష్(25) నర్ర సందీప్ బైక్‌పై గవ్వలపల్లి నుంచి స్వగ్రామానికి వెళుతున్నారు. గజగట్లపల్లి గ్రామానికి చెందిన ఆటో మడూరులో శివారులోకి రాగానే రెండు వాహనాలు ఎదురెదురుగా ఢీకొన్నాయి. దీంతో తీవ్రంగా గాయపడిన ఆటో డ్రైవర్, బైక్ వస్తున్న ఇద్దరినీ మెదక్ ఆస్పత్రికి తరలించారు. అప్పటికే గణేష్ మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. పరిస్థితి విషమంగా ఉన్న సందీప్, ఆటో డ్రైవర్ ముంద్రాతి కరుణకర్‌ను మెరుగైన వైద్యం కోసం హైదారాబాద్‌కు తరలించారు. ఈ మేరకు పోలీసులు వివరాలు నమోదు చేసుకున్నారు.

కట్టుమిషన్లు సీజ్

జిన్నారం(పటాన్‌చెరు): అధికార పార్టీకి చెందిన నాయకులు మహిళలకు కుట్టుమిషన్లను అందించేందుకు యత్నిస్తున్నారని కాంగ్రెస్ నేతలు ఆరోపించారు. గుమ్మడిదల మండలంలోని బొంతపల్లి పంచాయతీ పరిధిలోని వీరభద్రనగర్‌లోని మహిళా భవనంలో కుట్టుమిషన్లు ఉండటంతో ఈ విషయాన్ని కాంగ్రెస్ నాయకులు గురువారం ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో ఎన్నికల ఎఫ్ఎస్‌టీ–2 బృందం అధికారి సంతోష్ ఆధ్వర్యంలో అధికారులు కుట్టుమిషన్లను పరిశీలించి స్థానిక బీఆర్ఎస్ నేతలతో మాట్లాడారు. గతంలో మహిళలకు మిషన్లు ఇచ్చేందుకు వీటిని ఇక్కడ ఉంచాల్సి వచ్చిందని, ఎన్నికల కోడ్ రావటంతో అందజేయలేదని అధికారులకు వివరించారు. ప్రస్తుతం కుట్టుమిషన్లను సీజ్ చేసి సంగారెడ్డికి తరలిస్తున్నామని సంతోష్ తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): పట్టణంలోని విద్యుత్ సబ్ స్టేషన్ మరమ్మతుల కారణంగా శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సిద్దిపేట సబ్ డివిజనల్ ఇంజనీర్ రవీందర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని పటేల్‌పుర, అంబేద్కర్‌నగర్, సంజీవయ్య నగర్, సాజీద్‌పుర, శంకర్‌నగర్, ఇంటిగ్రేటేడ్ మార్కెట్, బోయగల్లి, వీవీ నగర్, పారుపల్లి, నర్సాపూర్, కరీంనగర్ రోడ్డు, హనుమాన్‌నగర్, దోబిగల్లి, లాల్‌కమాన్ పరిసర ప్రాంతాల్లో ఉదయం 10.15 గంటల నుంచి మధ్యాహ్నం 12.15 వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని చెప్పారు.



ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

ఓటు హక్కు వినియోగించుకోవాలని ర్యాలీ

ఓటు హక్కును వినియోగించుకోవాలని విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. శుక్రవారం మండల కేంద్రమైన కౌడిపల్లిలోని ఎస్టీ గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు గ్రామంలోని ప్రధాన రహదారుల్లో ఈ కార్యక్రమం చేపట్టారు. ఓటర్లకు అవగాహన కల్పించారు. ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ ఈనెల 30న జరిగే ఎన్నికల్లో ఓటు వేయాలని చెప్పారు.

– కౌడిపల్లి(నర్సాపూర్)

మాక్ పోలింగ్

నర్సాపూర్ మండలం కాగజ్ మద్దూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం మాక్ పోలింగ్ నిర్వహించారు. రిటర్నింగ్ అధికారిగా విద్యార్థిని కీర్తన అభ్యర్థుల నుంచి నామినేషన్లు స్వీకరించారు. అభ్యర్థులుగా విద్యార్థులు మైత్రి, సిద్ధార్థ్ నామినేషన్లు వేశారు. పోటాపోటీగా జరిగిన ఎన్నికలో సిద్ధార్థ్ గెలుపొందినట్టు ఆర్‌ఓ కీర్తన ప్రకటించారు. మాక్ పోలింగ్ లో ప్రిసైడింగ్ అధికారిగా సంగీత, సహాయ ప్రిసైడింగ్ అధికారిగా లక్ష్మీనర్సింహగౌడ్ పోలింగ్ నిర్వహించారు. పోలింగ్ అధికారులుగా ఎస్.హరిప్రియ, ఎస్.గౌతమ్, టి.మల్లికార్జున్ వ్యవహరించారు. బూత్ లెవెల్ అధికారిగా విజయ, సహాయకురాలిగా వాణిశ్రీ పోల్ చీటీల పంపిణీతోపాటు ఓటర్ల గుర్తింపులో చురుకుగా పనిచేశారు.

– నర్సాపూర్ రూరల్



ఓటు వేస్తున్న విద్యార్థి



ఓటేసేందుకు బారులు తీరిన విద్యార్థినులు



శిబిరంలో మాట్లాడుతున్న శ్రీనివాసులు

నిబంధనలు పాటించాలి

ఉద్యోగులు ఎన్నికల నిబంధనలు పాటించాలని నియోజవకర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి శ్రీనివాసులు సూచించారు. శుక్రవారం ఎన్నికల పీఓలు, ఏపీఓలకు శిక్షణ ఇచ్చారు. ఎన్నికల కమిషన్ నిబంధనలు వివరించి వాటిని అందరూ పాటించాలని చెప్పారు. కార్యక్రమంలో అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి కమలాద్రి తదితరులు పాల్గొన్నారు.

– నర్సాపూర్

సంక్షిప్త వార్తలు

◆ **కాంగ్రెస్ శ్రేణుల హర్షం**



నర్సాపూర్ రూరల్: మెదక్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఆంజనేయులు గౌడ్ నియమించినందున పార్టీ నాయకులు శుక్రవారం హర్షం వ్యక్తం చేశారు. పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం పని చేసే ఆంజనేయులు గౌడ్ ను గుర్తించి పదవి ఇవ్వడం శుభ పరిణామన్నారు. కార్యక్రమంలో నర్సాపూర్ మండలం ఉప సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు అశోక్ గౌడ్, లింగం గౌడ్, సలీం, నర్సింలు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

◆ **మనోహరాబాద్‌లో..**

మనోహరాబాద్(తూప్రాన్): రాష్ట్రంలో కాంగ్రెస్ విజయం ఖాయమని పార్టీ మండల అధ్యక్షుడు జూపల్లి మల్లారెడ్డి, గజ్వేల్ నియోజవకర్గ మాజీ యూత్ కార్యదర్శి నర్సింహాచారి, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ కార్యదర్శి సర్వేష్‌గౌడ్ అన్నారు. మండలంలోని పలు గ్రామాలలో ఇంటింటా ప్రచారం నిర్వహించి నర్సారెడ్డికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేసీఆర్‌కు రెండు సార్లు అవకాశమిచ్చిన ప్రజలు మూడోసారి కాంగ్రెస్ రావాలని కోరుకుంటున్నారన్నారు.

◆ **వర్గల్ నవోదయ వైస్ ప్రిన్సిపాల్‌గా రమేశ్**

వర్గల్(గజ్వేల్): వర్గల్ నవోదయ వైస్ ప్రిన్సిపాల్‌గా రమేశ్ అంచురి శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. నాలుగు సంవత్సరాల నుంచి ఇక్కడి నవోదయలో ఇంగ్లీష్ పీజీటీ (పోస్టుగాడ్యుయేట్ టీచర్)గా సేవలందిస్తున్నారు.

◆ **భయ్యా.. మీ ఓటు మాకే..**

నర్సాపూర్ : శుక్రవారం పట్టణంలోని జామియా మసీదు వద్ద బీఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులు నాయకులు పోటాపోటీగా ప్రచారం చేపట్టారు. బీఆర్ఎస్ అభ్యర్థి సునీతారెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థి రాజిరెడ్డి పార్టీ నాయకులతో వచ్చి మసీదు వద్ద వేచి ఉన్నారు. ముస్లింలు ప్రార్థనలు చేసి బయటకు రాగానే తమకే ఓటు వేయాలని అభ్యర్థించారు.

◆ **కరపత్రాల ఆవిష్కరణ**

మునిపల్లి(అందోల్): ఈ నెల 27 నుంచి 29వ తేదీ వరకు హనుమాన్ మందిర పునఃనిర్మాణోత్సవంలో భాగంగా శిఖరస్థాపన, దత్త పాదుకల స్థాపన కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు డాక్టర్ మహంత్ సిద్దేశ్వరానందగిరి మహరాజ్ తెలిపారు. శుక్రవారం ఉత్సవాలకు సంబంధించిన కరపత్రాలను మాజీ ఎంపీపీ రాజేశ్వర్‌రావు ఆవిష్కరించారు.

గిరిజన గురువును విస్మరించడం తగదు

జహీరాబాద్: గిరిజన గురువు చిత్రపటాన్ని తీసుకోవడానికి పీసీసీ అధ్యక్షుడు నిరాకరించడం తగదని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, బీఎస్ఎన్ఎల్ సభ్యుడు శంకర్ నాయక్ అన్నారు. శుక్రవారం జహీరాబాద్‌లోని అతిథి హోటల్‌లో గిరిజన నాయకులతో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవల నారాయణఖేడ్‌లో కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన సభకు టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి వచ్చారన్నారు. గిరిజన నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంతో తమ గురువు సేవాలాల్ మహారాజ్ చిత్రపటాన్ని బహూకరిస్తే తీసుకోకుండా పక్కకు నెట్టేశారన్నారు. గిరిజనులకు సముచిత గౌరవం ఇచ్చే వారినే ఎన్నుకోవాలని కోరారు. సమావేశంలో మిర్జంపల్లి సర్పంచ్ గోపాల్, నాయకులు హీరూరాథోడ్, సంజీవ్, నరేందర్, సికిందర్, కీరు, రథన్‌సింగ్, పాండు, ప్రేమ్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న గిరిజన నాయకులు